V6 NEWS వెలుగు

[www.website.com] P.N. 16 Hyderabad 21-Nov-18



# సీనియర్ సిటిజన్స్ కోసం..

కేడబ్ల్యూసీ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం 'అన్‌ముక్త్ ఫెస్టివల్' కార్యక్రమం నిర్వహించబోతున్నారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ గ్రౌండ్స్‌లో ఈ లైఫ్ స్టైల్ ప్రదర్శన జరగనుంది. ఈ ఫెస్టివల్ విశేషాలను మంగళవారం సోమాజీగూడలోని మెరిక్యూర్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలిపారు. ప్రదర్శనలో వృద్ధులకు కావాల్సిన అని వస్తువులు అందుబాటులో ఉంటాయి. అంతే కాకుండా వివిధ రంగాల్లోని ప్రముఖులు, పలు ఎన్జీఓలు హాజరై సీనియర్ సిటిజన్స్‌కు కావాల్సిన సలహాలు ఇస్తారు. హెల్త్, వెల్‌నెస్, హోమ్ హెల్త్ కేర్, ఫైనాన్స్, లీగల్, టెక్నాలజీలకు సంబంధించిన విషయాలతో పాటు లైఫ్ స్టైల్ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఫెస్ట్‌లో ప్రతీ సీనియర్ సిటిజన్ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

